ఒదిలాడు. ఆ పూవుని ఆమె అందుకుని తలలో తురుముకుని చేతిని గాలిలో ఊపింది.

'నేను పంపిన కానుకను ఆవిడ జడలో ఎలా తురుముకుంది? నేనెవరు? తనెవరు? తనకు నాకు ఎటువంటి స్నేహం? కనీసం ఒకళ్ళ ముఖాలు ఒకళ్ళం సరిగ్గా చూసుకోనైనా లేదే? తనని చూసినపుడు నాకు కలిగిన భావమే నా పట్ల తనకు కలిగిందా? ఏది ఏమయినా రేపు తనని ఎలాగయినా కలుసుకోవాలి' అనుకుంటూ బయలుదేరాడు.

ఎప్పటిలా గుట్టఎక్కి కూర్చున్నాడు. తను రాగానే తన వద్దకి వెళ్ళాలనుకున్నాడు. ఆ రూపం కనపడలేదు. ఎదురు చూశాడు. మసక చీకట్లు కారు చీకట్లు కమ్ముకున్నాయి. ఆవిడ రాలేదు. శరత్ హృదయం తల్లడిల్లిపోయింది. తన గుండె కాలిపోతున్న బాధ పడ్డాడు.

'రేపయినా వస్తుందిలే' అని సరిపెట్టుకున్నాడు.

రెండవరోజు, మూడవరోజు ఎంతో బరువుగా సాగాయి. తన జీవితంలో తీయదనం అదృశ్యమై కాలకూటవిషపు చేదు చోటు చేసుకుంది.

నాలుగవరోజు ఆవిడ ఇంటివైపు బయలుదేరాడు. జనం ఎవరి శవాన్నో మోసుకొస్తున్నారు. శరత్ హృదయంలో ఏదో భయం, వెంటనే దుఃఖం మొదలయ్యింది.

'ఛ' తన ఆలోచన్ని ఖండించుకున్నాడు.

జనంలోంచి ఒక వృద్ధురాలు "ప్చ్, ప్చ్, ప్చ్ బంగారు ముద్దపిల్ల. ఇరవయ్యేళ్ళకే నూరేళ్ళునిండాయి. ఏదో మాయదారిరోగం. చూస్తుండగానే బిడ్డ మాయం అయ్యింది" అంది.

'నేను చూసి ఆనందించే నా అందాలరాణి కాదు కదా? అవును తనే, ఆమె నా బంగారు ముద్దే, అందుకే నాకిన్నాళ్ళు నా కంటి చూపుకు హాయిగా ఉంది' అనుకున్నాడు. జనంలో ఒకడిగా తనూ నడుస్తూ బావురుమన్నాడు నోటికి జేబురుమాలు అడ్డుపెట్టుకుని.

ఆమెను ఖననం చేసిన చోట ప్రతి రోజు కలువ పూలు పెట్టి ఏడుస్తున్నాడు. నిద్రాహారాలు అన్నీ మానేశాడు. తను రోజూ ఎక్కి కూర్చుని చూసే గుట్టను, తను తిరుగాడే ప్రాంతాన్ని చూస్తూ పిచ్చివాడై పోతున్నాడు శరత్.

* * * * * *

శరత్ గుండెగాయం కాలం మాన్పేసింది. సంసార సాగరంలో మునిగి తేలుతున్నాడు. అనుకూలవతి భార్య. హోదాగల ఉద్యోగం. ఇద్దరు మగపిల్లలు. కాలం గడుపుతూ వరంగల్‌లోనే ఉంటున్నాడు. "ఏమండీ ఈ రోజు భద్రకాళివైపు వెడదామండీ!" అంది ఆవిడ గారు. పిల్లాపాపలతో బయలుదేరారు. ఎత్తయిన నరసింహస్వాములవారి గుడిని చూడగానే పెద్దవాడు గుడి ఎక్కాలని మారాం చేశాడు. ఆవిడగారికి, శరత్‌గారికి ఎందుకో ఇష్టం కాలేదు. పిల్లవాడ్ని సంబాళించలేక ఎక్కారు. భార్యాభర్తలిరువురూ ఏదో ఒకటి ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటారు. కాని ఎందుకో ఉభయులు మౌనంగా ఉన్నారు.

"ఏమండీ మౌనంగా అదోలా ఉన్నారు?" అంటూ ఆవిడ మౌనాన్ని విచ్ఛిన్నం చేసింది.

"అబ్బే ఏం లేదు సుజా! పైగా నీవు కూడా అదోలా ఉన్నావు!" అన్నాడు.

"బావుంది వరస, నాకేం పొయ్యేకాలం? పచ్చటాకుల్ల జబ్బుగల వాళ్ళకి ప్రపంచమంతా పచ్చగానే ఉంటుందంట. అదోలా ఉంది మీరు" అంది ఆవిడ.

"ఓ ...."అన్నాడు.

మళ్ళీ మౌనం చోటు చేసుకుంది.

"ఏమండీ వెడదాం పదా! మూగాళ్ళలా కూచోవడం దేనికి?" అంది దబాయింపుగా.

దొంగలా దొరికి పోయాడు శరత్.

"ఏమండీ మీ బాధ ఏంటి?" అంది ఆవిడ మృదువుగా. లాభం లేదు. నయువుగా నిలదీసింది. బుజ్జగించింది.

"సుజా....నాగతం గురించి విని నన్ను అపార్థం చేసుకోవుగదా?" అన్నాడు.

"మిమ్మల్ని ఎప్పుడైనా అపార్థం చేసుకున్నానా?" నన్ను అర్థం చేసుకుంది మీరు ఇంతేనా?" అంది.

"నా పెళ్ళికి ముందు మరొకర్ని ప్రేమించాను. ఈ స్థలం నాకు ఇదివరకే చాలా పరిచయం" అన్నాడు.

"ఓస్ ఇంతేనా...." అంటూ కొట్టిపడేసింది. చూడండి! మన వివాహవ్యవస్థ ఎలా ఉందంటె? పెళ్ళికి ముందు ఎవరు ఎవరో? ఎవరు ఎలాంటి వారో ఎవరికీ తెలియదు. అయినా ఇద్దరు పెళ్ళి చేసుకుంటారు. పిల్లల్ని కంటుంటారు. కాలం గడుపుతారు. అంటే గతాన్ని మరచి వర్తమానాన్ని సరియైన రీతిలో గడుపుతారు. గతంలో ఎవరు ఎవర్ని ప్రేమించారో? కామించారో అనుకోవడానికి ఆధారాలు ఏ మాత్రం ఉండవు. గతం గురించి ఏదో తెలిసినంత మాత్రానా అపార్థాలు, అర్థాలు చేసుకోవడం అమానుషం అంటాను" అంది ఆవేశంగా.

"సుజా....నీ ఆలోచనాసరళి ఇంత విశాలమైందని నేనూహించలేదు. నేనెంతో గర్విస్తున్నాను. నా అభిప్రాయం కూడా ఇటువంటిదే సుజా...." అన్నాడు.

"సరేలే అసలు విషయం చెప్పండి" అంది.

"ఒక పదేళ్ళ క్రితం నేనిక్కడ ప్రకృతి ఆరాధనకై కూర్చుని ఒకమ్మాయిని ఆ కాలువగట్టున చూశాను. కొన్నాళ్ళకు అభినయాలు, పూలు కాలువలో వదలడాలు....".

"ఆగండి! నేచెబుతాను!......అనుకోని పరిస్థితుల్లో మేము అర్ధరాత్రే వైజాగ్ వెళ్ళి అక్కడే స్థిరపడి పోయాము" అంటూ శరత్ సంభాషణల్ని పూరించింది ఆవిడ.

"సుజా.....! అన్నాడు శరత్.

భార్యాభర్తలిరువురు ఒకళ్ళ ముఖాలు ఒకళ్ళు చూసుకున్నారు. ఎంతోసేపు మౌనంగా ఉండి పోయారు. ఇరువురు గత పది సంవత్సరాల స్మృతిపుటల్లోకి వెళ్ళారు. ○

# తెగింపు

పేకాట జోరుగా సాగుతోంది.

"నా సంటి దానికి ఒల్లు కాలిపోతుంది. కళ్లు ఇప్పనేపోతంది. గుక్కెడు పాలుగూడా తాగనేదు. తవరికాడకి తీసుకొద్దామన్నా ఈల్లేని పరిత్తితి బాబూ. మీ పాదాల మొక్కుతాను. ఒక్కసారి గుడిసెకొచ్చి సూడండి" కాళ్ళా వేళ్ళా బతిమాలాడు యాదయ్య.

"ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడకి వచ్చేయడానికి నేనేం నాటు వైద్యున్నేంటిరా — ఆ నాటు వైద్యుణ్నే పిలుచుకో ఫో" కసిరేసాడు డాక్టర్

"మీరు సూదిమందు ఏత్తేగాని నాబం నేదని తేల్చేసినాడు బాబూ కనకయ్య. తవరు రాపోతే నా

## కమల పెళ్ళి

ఈ రోజే కమల పెళ్ళి.

కమల, లక్ష్మి స్నేహితులు. స్నేహితురాలి పెళ్ళికి వెళ్ళటానికి ఏ చీర కట్టుకోవాలి అని బీరువా తీసింది లక్ష్మి. ఈ వేసవికాలంలో పట్టు చీర కట్టుకోవాలంటే చాలా ఇబ్బంది, గాలి వేయదు. అందుకని తనకి ఇష్టమైన నీలం కలర్ నేతచీర తీసుకొంది. చీర కట్టుకొని సింపుల్‌గా తయారైన లక్ష్మిని చూచి లక్ష్మి అత్తగారు "అదేమిటే పెళ్ళికి వెళుతూ పట్టుచీర కట్టుకోకుండా, పెద్ద గొలుసు వేసుకోకుండా వెళుతున్నావు" అంది. "ఈ రోజు చాలా ఉక్కగా ఉంది కదండి అందుకని" అని నసిగింది లక్ష్మి. "ఏమోనమ్మ మా కాలంలో పెళ్ళి అనేసరికి పట్టుచీర, పట్టెడు నగలు పెట్టుకొనే వాళ్ళం. ఈ కాలంపిల్లలకు అన్నీ బరువే" అంటూ ఇంకా ఏవో నసుగుతూనే వున్నారు. లక్ష్మి అవేమీ పట్టించుకోకుండా కమల వాళ్ళ ఇంటికి బయలుదేరింది.

లక్ష్మి వెళ్ళేసరికి కమలవాళ్ళ ఇల్లు చాలా హడావిడిగా వుంది. విడిదిలోకి పెళ్ళివారు దిగినారంట, అందుకని వాళ్ళకి అవి ఇవి తీసుకొని వెడుతున్నారు. నన్ను చూడగానే కమలవాళ్ళ అమ్మగారు "రామ్మ లక్ష్మి. కమల గదిలో వుంది" అని కమల వున్న గదిని చూపించినారు. నన్ను చూచిన కమల "ఇప్పుడా తల్లి రావడం" అంది విరుకోపంగా. కమలను చూస్తూనే

అనూరాధ

సంటిది అన్నేమంగా సచ్చిపోతాది బాబూ'' కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు యాదయ్య.



దొరగారి కాళ్ళ దగ్గర విశ్వాసంగా పనిచేసేవాడు యాదయ్య. దొరగారు వాడి పెళ్ళాన్ని చెరిచేసారు.

ఆమె ఉరి తీసుకుంది, పెళ్ళాం పోయాక పిచ్చివాడు లాగ తయారయ్యాడు. అప్పుడు దొరే మానిపించే సాదు పనిలోంచి, వాడికి మిగిలింది ఆ చంటిది—

బంగారమ్మ యాదయ్య మరదలు.

తన పసిబిడ్డ చనిపోడంతో పాలన్నీ యాదయ్య కూతిరికి పెడుతోంది. బంగారమ్మ బెంబేలెత్తి పోయింది చంటిదాని పరిస్థితికి.

నిరాశగా వెనుతిరిగాడు యాదయ్య.

ఆ ఊళ్ళో అనాదిగా దొరే ప్రెసిడెంట్. అతన్ని ఎదిరించిపోయి చేయగల దమ్ము ఎవరికీ లేదు. సాదా మనుషులని ఆయన లెక్క చేయడు. ఊరి చివరఉన్న బడుగువర్గాలు కుక్కల్లా పడుంటారు.

దొరగార్ని ఎవరూ ఎదిరించ లేరు.

ఎదిరిస్తే బతికి బట్ట కట్టలేరు.

పేకాటంటే ప్రాణం అతనికి

ఊళ్ళో అతను కన్నేసిన ఆడది తొంగితీరాల్సిందే

"ఆట ఓ అరగంట ఆపి ఆ యాదయ్య కూతుర్ని మాడవయ్యా డాక్టరూ'' అలా చెప్తేమాలు డాక్టరుకి

డాక్టర్ మాస్తారు.

కాని — దొర చెప్పలేదు.

రంజిగా సాగుతున్న పేకాట ఆపడం అతనికిష్టం లేదు.

* * *

యాదయ్య గుడిసెలో పొయ్యి రాజిలేదు.

బంగారమ్మకేం తోచలేదు.

చంటిదాని ఒంటిమీద వెయ్యేసిన ఆమె కెవ్వుమంది.

ఇంటికి చేరబడిన యాదయ్య తుళ్ళిపడ్డాడు. ఒక్కసారి గుడిసె గొల్లుమంది.

చుట్టూచేరిన పేదోళ్ళలో దుఃఖం కట్టలు త్రెంచుకుంది.

కొందరి కళ్ళు ఎరుపెక్కాయ్

కొందరి గుండెలు ఎగిసెగిసి పడ్డాయి

పేదోళ్ళందరికో తెగింపు

అగ్ని ప్రవాహంలా వాళ్ళు

ఆ ప్రవాహం చూసిన డాక్టరు, దొరగారు, అనుచరులూ దౌడుతీసారు. ●

——— పురిజాల సుధాకర్

---

ఆశ్చర్యపోయాను. కమలని పెళ్ళికూతురుగా బాగా మేకప్ చేశారు. అసలే అందమైన కమల, ఆ ముస్తాబుకి ఇంకా అందంగా వుంది. "ఏమిటే అలా చూస్తున్నావ్'' అని నన్ను ఒకటి వేసింది "అబ్బ కమల నిన్ను చూస్తే నాకు ఏమనిపిస్తుందో తెలుసా'', "ఏమనిపిస్తుందేమిటి'', "నేనే పెళ్ళికొడుకునైతే బాగుండునని'' ఇద్దరూ మనసార నవ్వుకున్నారు లక్ష్మి మాటలకు. "ఇంతకీ నిన్ను ఇంత ఇదిగా తయారు చేసిన వారు ఎవరు?'' అన్నాను. "మా అక్క, మా వదిన నన్ను రెండుగంటలు తినేసారు'' అంది సిగ్గుగా.

ఇంతలో విడిదిలో దిగిన కమల అత్తగారు, ఆడబడుచు పెళ్ళికూతుర్ని చూడటానికి వస్తున్నారని చెప్పారు. వెంటనే నేను, కమల లేచి నుంచున్నాము. కమలవాళ్ళ అత్తగారు, ఆడబడుచు, పట్టుచీరలు కట్టి, మెడ తిరగనన్ని నగలు పెట్టి అత్తగారి హోదాకి తగ్గట్లు పోజుపెట్టి వచ్చి కూర్చున్నారు. 'నమస్కారమండి నేను కమల స్నేహితురాలిని' అని నన్ను నేను పరిచయం చేసుకున్నాను. ఒకసారి నా చీర వంక, మెడ వంక చూసి మొహం త్రిప్పుకున్నారు. ఆడబడుచు కమలని ఎగాదిగా చూచి "ఏమిటి పెళ్ళికూతుర్ని ఇలా తయారు చేశారు, అసలే మేము వీడియో తీస్తున్నాము. నేను మా వదినని బాగా చేస్తాను ఇవన్నీ తీసెయ్యండి'' అని అంది. నేను ఆశ్చర్యపోయాను. కమల నా వంక దీనంగా చూస్తుంది. కష్టపడి 2 గంటలు అక్క, వదిన తనని ఎంతో ప్రేమతో తయారు చేసినారు, ఇప్పుడు ఇవన్నీ తీసేసి మరల గంగిరెద్దులా వాళ్ళు చెప్పినట్లు అలంకరించుకోవాలా? కమలవాళ్ళ అమ్మగారు ఎప్పుడు వచ్చారో అలాగే లేమ్మ మీ వదినను మీ ఇష్టం వచ్చినట్లు చేయండి అంది. "వాళ్ళని కాదు మా అమ్మని అనాలి. పెళ్ళి కాకుండానే వాళ్ళ ఇష్టాలు మొదలు పెడుతున్నారు.



ఇంక పెళ్ళయితే నా ఇష్టానికి విలువ లేదు'' అని వాళ్ళు వెళ్ళి పోయాక కమల నా దగ్గర వాపోయింది.

భోజనాలు జరుగుతున్నాయి ముందు మగపెళ్ళి వారికి ఏర్పాటు చేశారు. వాళ్ళ పంక్తిలో ఒక విస్తరి ఖాళీగా వుందని నన్ను కూర్చోమన్నారు కమలవాళ్ళ అమ్మగారు. సరే అని కూర్చున్నాను. ఇంతలో మగపెళ్ళి వారి తరఫున ఒక ఆయన వచ్చారు. పెళ్ళికొడుకు తల్లి "మా మనిషి వచ్చారు మీరు లేవండి వారు కూర్చుంటారు'' అంది. నాకు చాలా సిగ్గు వేసింది. కమల వాళ్ళమ్మగారు నన్ను చూచి చాలా బాధపడ్డారు. "ఏమీ అనుకోకమ్మ'' అని నా చేతులు పుచ్చుకున్నారు "మీరు బాధ పడకండి పర్వాలేదు'' అన్నాను.

ఇక పెళ్ళిదగ్గర అత్తగారు చేసిన హడావిడి అంతా ఇంత కాదు. మాకు పెళ్ళి సరిగ్గా కనిపించటం లేదని ముందు కూర్చున్న వాళ్ళని లేపి మాకు కుర్చీలు వేయండని, పెళ్ళి కొడుకుకి గాలి వేయటం లేదని విసరమని, నిదుర వస్తుంది టీలు ఏర్పాటు చేయమని చంటిపిల్లలకు పాలు కావాలని ఒక్కటే హడావిడి, ఇవతల పెళ్ళి ముహూర్తానికి అన్ని సమకూర్చుతున్నారు కమల అక్క, వదిన. పెళ్ళికి మంచి చీరలు కట్టుకొని పెళ్ళిదగ్గర కూర్చుని కమలకి అన్నీ దగ్గర వుండి చూద్దాం, అనుకొన్న అక్క, వదిన పెళ్ళి చూడటం కాదుకదా అసలు నిలువటానికి కూడా అవకాశం ఇవ్వలేదు ఆ అత్తగారు. ఇన్ని చేసినా మాకు మర్యాదలు జరగలేదు, పెళ్ళివారిని ఎవరూ పట్టించుకోవటం లేదని పెళ్ళిలో పెద్ద గొడవ పెట్టేసింది ఆవిడ. "ఔ రా ఏమి అత్తగారివమ్మ తల్లి ఒక్కసారి నీ కూతురు పెళ్ళి గుర్తుకు తెచ్చుకో'' అని పెద్దగా అరవాలనిపించింది నాకు. ●

---

ఈ కొత్త రచయితలు శీర్షికలో ఒక మంచి కథకు వారం వారం 116/— రూపాయలు బహుమతిగా అందజేస్తాం.